

తెలియని విలువలు

ఆర్. శీతారామారావు

'అన్నయ్యకు!

కొన్నాళ్ళ క్రితం ఇల్లు వదిలి వెళ్ళిన నీకు ఇప్పుడు ఉత్తరం వ్రాస్తున్నాను నన్ను లాలించి, ప్రేమించిన అన్నయ్యా, మమ్మల్నందర్నీ వదిలి వెళ్ళాడనే విచారం తప్ప, జీవితంలో ఇంకే మనఃక్లేశమూ లేకుండ సుఖంగా కాలం గడిపాను.

నా అదృష్టం కొద్దీ, పూర్వజన్మలో చేసుకున్న పుణ్య సుకృతం కొద్దీ, నన్ను ఆదరాభిమానాలతో ప్రేమించే భర్త దొరకటం, దానికితోడు హోదా, దర్జా ఉన్న ఉద్యోగం ఆయనకు లభించడం! మొత్తానికి నా జీవితం సుఖ సంతోషాలకు నిలయమై పోయింది!

అన్నయ్యా! మమ్మల్నందర్నీ కాదని వెళ్ళిపోయి నీవు సాధించిన దేమిటి? అమ్మకూ, నాన్నకూ హృదయాల్లో విచారపు జ్యోతులను వెలిగించటం తప్ప!—నీవు విడిచిపెట్టి వెళ్ళినందుకు నాన్న ఎంత విచారపడ్డాడు? అమ్మ గుండె—బ్రద్దలయ్యేటట్లు ఏడ్చింది జీవితం అంతా ఆ విధంగా గడిపి, చివరి నిముషం వరకూ నిన్ను గురించే కలవరిస్తూ, మనల్ని వదిలి శాశ్వతంగా వెళ్ళిపోయారు నీ పట్టుదల నెగ్గటానికే చూసుకున్నావు గానీ, ఇతర విషయాలు ఆలోచించావుకావు! అనేక కట్టుబాట్లు ఉన్న ఈ దేశంలో పుట్టిన మనం ఒక్కసారిగా బంధనాలను తెంపేసుకొని విముక్తి పొందాలనుకోవడం కేవలం హాస్యాస్పదం! కాలం న్యాయాన్ని నిర్ణయించేంతవరకూ పరిస్థితులకు అణిగి మణిగి ఉండటం మన విధి!

కానీ, ఏం లాభం?

ఆనంద సాగరంలో విషాదపు బొట్లను నిర్దయగా రాల్చి, అమృతాన్ని హాలాహలంగా మార్చిన నీవు, నీ పట్టుదల నెరివేరినందుకూ, నీ ఆశయాలు సఫలీకృతమైనందుకూ సంతోషపడిఉండవచ్చు!

నిన్ను వదిలి ఎన్నడూ ఉండలేని అమ్మ, నరాల బలహీనతకు లోనై, పిచ్చిదయి, చివరి రోజుల్లో దారుణమైన చావు పొందింది! బయట చాలా నిబ్బరంగా ఉన్నట్లు నటించ ప్రయత్నించిన నాన్న—ఆ దిగులుతోనే తీసుకుంటూ నాన్న గూడా పోయారు!

నీది చాలా రాతి గుండె అన్నాయ్! కఠినంగా ప్రవర్తించి మమ్మల్ని దూరం చేసుకొని ఏం బావుకున్నావో ఊహించలేకుండా ఉన్నాను!

ఒక్కసారిగా సాంఘిక కట్టుబాట్లను పెకల్చిన తెంచుకోటానికి ప్రయత్నించినందుకు, కాలం తెచ్చిన పరిణామాలకు ఫలితం వాళ్ళు అనుభవించారు! సాక్షిగా మాత్రం నేను మిగిలాను స్నేహితుల ద్వారా ఇవన్నీ నీవు విని ఉండవచ్చు! బాధ కల్గలేదా అన్నాయ్! అయినప్పటికిని నీవు భరిస్తావ్! అది నాకు తెల్సు! —ఆ మధ్యన ఇదివరకు మన ఇంటి ప్రక్కనే ఉండే రఘురామయ్య కల్సి, నీవు హైద్రాబాదులో ఉంటువ్నట్లు, నిన్ను కలుసుకొని నీతో రెండు రోజులు గడిపినట్లు చెప్పాడు ఈ అడ్రసు ఆయన దగ్గర సాధించిందే!

ఆయన చనిపోయిన తరువాత మా పరిస్థితి చితికిపోయింది జీవితంలో నిజమైన కష్టాలు ప్రారంభమయ్యాయి! మూర్తి బి ఏ పాసయ్యాడు బ్రతుకుబాటను కల్పించుకోవాలని సిటీకి వస్తున్నాడు నీకు తెల్సుగా ఈ రోజుల్లో డిగ్రీ కాగితానికున్న విలువ! మామూలు తెల్ల కాగితమే నయం దానికన్నా, కనీసం ఏదన్నా రాసుకోటానికన్నా పనికొస్తుంది! విజయవాడలో ఉద్యోగం దొరకటం దుర్భరమైంది బ్యాంకులో జీవనోపాధి కేసిన డబ్బు క్రమేపీ తగ్గిపోతున్నది ఇటువంటి స్థితిలో వీణ్ణి నీ దగ్గరకు పంపిస్తున్నాను! మేనమామవు, ఆశ్రయాన్ని కల్పిస్తావన్న ఆశతో! శక్తికి మించినదయితే తలపెట్టకు! మంచి స్థితిలోఉన్న నిన్ను కష్ట పెట్టాలని నా అభిమతంకాదు హైద్రాబాదు మూర్తి వస్తుంటే, కనీసం వాడి ద్వారా నైనా నీ క్షేమం తెలుస్తుందని, ఆశిస్తూ

నీ చెల్లెలు

సుందరమ్మ

—ఇంత పెద్ద ఉత్తరాన్ని చదువుకున్న గౌరీపతిగారు తలెత్తి, అప్పుడు మధురమూర్తిని పరకాయించి చూశారు!

అతని బట్టలు పూర్తిగా మాసిపోయినాయి! మనిషి బక్కపల్చగా ఉన్నాడు! ముక్కు కొటేరు తీర్చినట్లుగాఉంది! చూడటానికి ఆకర్షణీయంగా ఉన్నాడు

టేబుల్‌మీద అమర్చిన అగరు వత్తుల ధూపం పరిమళంతో గది అంతా సువాసనలతో నిండిపోయింది! ఉదయపు కిరణాల లేత కాంతి కిటికీలగుండా గదిలోకి ప్రసరిస్తున్నది

గౌరీపతిగారు ఉత్తరాన్ని మడిచి కవరులో పెట్టి, బల్లమీద ఉంచారు ఆయన కదిలిపోయారు ఒక విధంగా మేనల్లుణ్ణి ఇన్నేళ్ల తర్వాత చూసినందుకు సంతోషపు ఛాయలు మనసులో పొడసూపినప్పటికిని, చెల్లెలు—ఉత్తరం ఆయన నిబ్బరాన్ని నీరుకంటే తేలిగ్గా మార్చివేసింది

కాసేపాగి, "కూర్చో" అన్నారు

—మూర్తి తటపటాయిస్తూ సోఫాలో అంచు చివర్న కూర్చున్నాడు

'మూర్తీ! ఇన్నేళ్ళ తర్వాత నిన్ను చూడగల్గుతానని నేను కలలో గూడా అనుకోలేదు నీ రాక చాలా సంతోషాన్ని కలుగ జేసింది'

ఆయన—మాటలు వింటున్న మూర్తి మనస్సు మేనమామపట్ల గౌరవభావంతో నిండిపోయింది తలవంచుకొని, కాలిక్రింద పరిచిఉన్న మెత్తని తివాసీని చూడటంలో నిమగ్నుడయ్యాడు

"నాన్న పోయినందుకు చాలా విచారంగా ఉంది! చెట్టంత మనిషి! సుందరం—పెండ్లిలో ఎంత కలుపుగోలుగా ఉన్నాడు!' మరిచిపోయిన జీవితపు మొదటి భాగం ఆయన కండ్లముందు మెదిలింది

'సుందరం చిలిపి పిల్ల! పెండ్లిలోనే తమలపాకుల్లో చింతపిక్కలు కట్టి ఇచ్చింది' ఆయన నవ్వకుండా ఉండలేకపోయారు, అది అని

తండ్రి—ఆకారం లీలామాత్రంగా క్షణకాలం మూర్తి కండ్లముందు మెదిలింది!

"నేను సంఘంనుంచి వెలివేయబడ్డవాణ్ణి! నా పద్ధతులూ, ఆశయాలూ ఎవరికీ నచ్చలేదు! చివరకు మా ఇంట్లోనే భరించలేకపోయారు మీ అత్తయ్యను స్వతంత్రంగా ఎవరికీ చెప్పకుండా పెండ్లి చేసుకున్నందుకు ఎంత గొడవ జరిగిందో అమ్మ చెప్పే ఉంటుంది'— ఆయన తేలిగ్గా నవ్వటానికి ప్రయత్నం చేసి విఫలుడయ్యాడు!

మూర్తి సూటిగా మామయ్యవైపు చూశాడు చిన్నప్పటినుంచీ, అతనికి మామయ్య అంటూ ఉన్నాడని తెల్సినప్పటినుంచీ, ఒక విధమైన గౌరవాభిమానాలు ఉన్నవి! ఎన్నడూ చూడనప్పటికిని, మామయ్య అతని దృష్టిలో ఆదర్శప్రాయుడు!

మాట్లాడకుండా తన వైపే చూస్తున్న మేనల్లుడికి చెప్తున్న సంగతులు రుచించాయని గ్రహించారు గౌరీపతిగారు! తన ఆశయాలూ, ఆదర్శాలూ ఎదుటి వారికి నచ్చినట్లు గ్రహిస్తే, ఆయనకు ఆవేశం పెరుగుతుంది! కండ్లు చిట్లిస్తూ అన్నారు

—'మూర్తీ! ఎవరు ఏమనుకున్నప్పటికిని నేనూ బ్రతికాను! సంతోషంగా జీవితంలో ఎంతైతే

—37 వ పేజీ చూడండి



కడిగాడు కండక్టరు'?

లోపల ఉన్న ప్రయాణీకులు సైతం ఉత్సుకతతో చూస్తున్నారు.

ఆ అబ్బాయి సంచిలోని తన పాత అంగీని బయటికి తీసి జేబులో చెయ్యిపెట్టిచూశాడు. కాని, దాంట్లో ఏముంది? గొలుసు లేదు. వెంకటస్వామి, పాలిమియాలు కూడ వెతికారు. బస్సులో అబ్బాయి కూర్చున్నస్థలంలో క్రిందా మీదా వెతికారు. కాని,లాభం లేకపోయింది.

"ఇక తప్పనిసరిగా కర్నూలు డిపోలో రిపోర్టివ్వాలిసిందే" అన్నాడు పాలిమియా. కండక్టర్ బెల్ మ్రోగించాడు. తొందరగా ఆ బస్సులో వెంకటస్వామీ, ఆ అబ్బాయీ వెళ్ళిపోయారు.

"గొలుసును కండక్టరే తీసుండవచ్చు." అన్నాడు పాలిమియా.

"అది అసంభవం. తన దొంగతనాన్ని బాహ్యంగా తెలుపుకునేట్లు ఆ సంచీని మళ్లీ యథాస్థానంలో ఉంచుతాడా?" అని అన్నాను.

"ఏం? ఎందుకుంచకూడదూ? అలా ఉంచినందువల్లే అతణ్ణి దొంగగా గుర్తించమని అనుకుని ఉండవచ్చుకదా?" ఎడమ చేతిని తలపైఆడించుకుంటూఅన్నాడుపాలీ.

"అవును; అదీ నిజమే."

"రిపోర్టిచ్చినా, ఇంక ఏమిచ్చినా ఆ గొలుసు చేతికింక రాదు" అన్నాడు పాలి.

నా బస్సు వచ్చింది. అందులో నుండి వాపసు వచ్చారు వెంకటస్వామీ, ఆ అబ్బాయిన్నీ; ఇంకో ఆయనానూ.

అశ్చర్యపోతూనే నేను బస్సు ఎక్కాను.

"గొలుసు దొరికిందోయ్" అన్నాడు వెంకటస్వామి.

"ఎట్లా?"

"ఈ అబ్బాయి, అసలు గొలుసు తీసుకురాలేదట. నకిలీ గొలుసు ఇచ్చిందట."

"అబ్బాయి పోగొడతాడని వాళ్లక్క ఇవ్వలేదట. ఇదో ఈయన ఈ అబ్బాయి బావగారు. ఈయనే స్వయంగా గొలుసు తీసుకుని వచ్చాడు" అని ఆ అబ్బాయి బావను చూపించాడు.

అతడు నవ్వుతూన్నాడు మూడో నంబరు—బీడి వెలిగించాడు వెంకటస్వామి.

పాలి తల గోక్కుంటూ నిలబడ్డాడు.

బస్సు కదిలింది. ★

ఆనందాన్ని జుర్రుకోవాలనుకున్నానో, అంతా అనుభవించాను! నన్ను వెలివేసి అవమానించినందువల్ల నాలో ఆత్మవిశ్వాసం పెరిగింది! నా స్వతంత్ర అభిప్రాయాలమీద విపరీతమైన గౌరవం వచ్చింది.' ఆయన నవ్వుతూ, కొంచెం ఆవేశపు పాళ్ళు గూడా మిళాయించి చెపుతున్న మాటలను మూర్తి శ్రద్ధగా విన్నాడు.

ఆయన— ధైర్యం, విశ్వాసం చూసి మూర్తిలో గౌరవం రెండింతలు పెరిగింది! మామయ్యవైపు ప్రేమగా చూశాడు.

—ఒక అందమైన అమ్మాయి గదిలోకి ప్రవేశించటంతో, వారి మాటలు ఆగిపోయాయి. ఆ అమ్మాయి గౌరీపతిగారికి ఏదో చెప్పటానికి ఆదుర్దాగా వచ్చి, తనకు అపరిచితుడైన వ్యక్తి ఉండటంతో, అక్కణ్ణించి నిష్క్రమించటానికి ఉద్యుక్తురాలైంది.

'ఆగు మంజులా!' అన్నారు గౌరీపతిగారు. ఆమె ఆగిపోయింది.

'ఏమమ్మా! ఏమిటో చెప్పటానికి వచ్చావ్?' అన్నారు ప్రేమగా కూతుర్ని చూస్తూ.

'బయట ఎవరివో సామాన్లున్నాయి! దిమ్మటానికి అడ్డం! ఎక్కడ పెట్టించాల్నో తెలియక' మంజుల చెప్పిన మాటలను విని మూర్తి తికమకగా 'అవి..... ..నావేనండీ!' అన్నాడు.

మంజుల అతన్ని సూటిగా చూసింది!

'మంజూ! ఇతని పేరు మధురమూర్తి! మా సుందరి కొడుకు. నీకు బావ!' తండ్రి చెప్పిన పరిచయ వాక్యాలు విని, మంజుల 'మేనబావ'గా అతన్ని పరకాయించి చూసింది. బంధువులు చాలా తక్కు

తెలియని పిలుపులు

19 వ పేజీ తరువాయి

వగా ఆమెకు తారసిల్లటంచేత — తమకు గూడా అందరిమల్లేనే బాంధవ్యపు పరిహద్దులు బరి గీయబడిఉన్నవన్న సంగతి ఆమె క్రొత్తగా వినటంవలన ఆశ్చర్యంగా చూసిన మాట నిజం!

మధురమూర్తి గూడా అప్రయత్నంగా ఆమెను చూశాడు. అతని కంటికి మంజుల చాలా మనోహరంగా కన్పించింది.

నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ, గౌరీపతిగారు అన్నారు—'మూర్తీ! మంజుల వెంబడి లోపలికి వెళ్ళి, కాఫీ అది తీసుకో, తీరిగ్గా ఉద్యోగ ప్రయత్నాల సంగతి తరువాత ఆలోచిద్దాం!' అన్నారు.

మంజుల వెంబడి నిశ్శబ్దంగా నడిచాడు మూర్తి.

* * *

రెండో రోజు మధురమూర్తిని గౌరీపతిగారు తనకు పరిచయమున్న మాధవరావుగారి దగ్గరకు తీసుకెళ్ళారు. ఆయన ఒక ప్రయివేటు కంపెనీ ప్రొప్రయిటర్! గౌరీపతిగారు మధురమూర్తిని గురించి చెప్పిన తరువాత ఆయన ఉద్యోగం ఇవ్వటానికి ఒప్పుకున్నారు. చిన్ననాటి మిత్రులవటంవల్ల ఆయన అంత తేలిగ్గా వాగ్దానం చేశారు.

ఇద్దరూ ఆయన దగ్గర శలవు తీసుకొని బయటకు వచ్చారు. గౌరీపతిగారు, మిత్రులు కలవటంవల్ల ఆయన వారితో ఆగిపోవాల్సివచ్చింది.

మూర్తి ఒక్కడూ హైద్రాబాద్ అందాలను చూసుకుంటూ, ఇంటికి చేరేసరికి పన్నెండు గంటలయింది.

ఇంట్లో ఎవ్వరూలేరు. అంతా నిశ్శబ్దంగా ఉంది. వంటమనిషి 'గౌరీపతిగారు ఇంకా ఇంటికి రాలేదనీ, మంజుల కాలేజీనుంచి వచ్చే సమయమయిందనీ' చెప్పింది.

మూర్తిని భోజనానికి లెమ్మంటే — 'కొంచె మాగి, అందరితోపాటు తింటానని' చెప్పి, గౌరీపతిగారి ఆఫీసు—గదిలో కూర్చున్నాడు.

ఆయన — గది చాలా అందంగా అలంకరించి ఉండటమే ఆ ఇంటికి ఒక ప్రత్యేకత. గదిలో టేబుల్‌మీద ఖరీదైన టేబుల్‌క్లాత్ పరిచివుంది. టేబుల్‌మీద వేదాంతానికి సంబంధించిన పుస్తకాలు పేర్చబడి ఉన్నాయి.

—ఊసుపోకకు ఏదన్నా చదువుదామని వెతుకుతున్న మూర్తికి అప్రయత్నంగా ఒక పాత డైరీ దొరికింది! అది భద్రంగా ఉంచబడటంవలన చెక్కు చెదరలేదు.

వద్దనుకుంటూనే, చూడాలనే అభిలాషను చంపుకోలేక, డైరీలోని పేజీలను గబగబా తిరగేశాడు. దాదాపు ఇరవై సంవత్సరాల క్రితం పాతకాలపు డైరీ అది. రాత కూడా కరక్కాయ సిరాతో రాయటంవల్ల గమ్మత్తుగా ఉంది.

తిరగేస్తుంటే, మూర్తి దృష్టి అనుకోకుండా కొన్ని పంక్తులమీదకి మరలింది.

"......జీవితంలో గడ్డు సమస్యను ఎదుర్కొన్న మొదటి రోజు ఇది! మేము వ్రాసుకున్న ప్రేమలేఖలు నాన్నగారి కంట బడ్డాయి. సుందరి చెప్పినట్లుంది ఈ రహస్యాన్ని గురించి....."

తల్లి—పేరు కనబడేసరికి అతను ఇంకొంచెం ఆసక్తితో చదవటం మొదలెట్టాడు.



తెలియని విలువలు

"........నేను ఏ విషయమూ దాచుకోకుండా సుందరికి చెప్పాను—కానీ, సుందరి నాన్నగారి దృష్టికి ఈ విషయాలు ఎందుకు తీసుకొని వచ్చినట్లో?.... ఇహ బయపడటం అనవసరం. ఎప్పుడో ఒకప్పుడు బయట పడాల్సినవే"

ఇంకో పేజీ తిప్పాడు

"నాన్నగారు ఇవ్వాళ పిలిచి అడిగారు జీవితంలో మొదటి సారిగా ఆయన—ముందు ధైర్యంతో నిలబడ్డాను. అన్ని సంగతులూ చెప్పాను! నిజంగా అంత ధైర్యం నా కెట్లా కలిగిందో? ......తల్చుకుంటుంటేనే, ఆశ్చర్య మేస్తున్నది! కమలను పెండ్లి చేసుకోకుండా ఉండలేను అని స్పష్టంగా చెప్పాను."

ఆతృతగా ఇంకో పేజీ తిరగేశాడు

"—ఇది జీవన్మరణ సమస్య! అన్ని ఆశలూ నా మీదనే పెట్టుకున్న కమలను అన్యాయం చెయ్యలేను!........ చెయ్యను!......ఉవ్వెత్తున లేచిన సముద్ర కెరటాల ఘోష మధ్యలో దారి తోచక నిలబడి ఉన్నాను ఇప్పుడు నేను వేయబోయే ఒక్కొక్క అడుగూ, తిరగబోతున్న ఒక్కొక్క మలుపు జీవితంలో...."

"—సుందరి నన్ను బలవంతం చేస్తున్నది నాన్న కుదిర్చిన సంబంధం చేసుకోమని, కులం లేని పిల్లను చేసుకుంటే భ్రష్టుణ్ణవుతావని బెదిరిస్తున్నది!........కులాలూ, మతాలూ....... ఇవన్నీ ముళ్ళకంచెలు! వీటిని గురించి బెదరటం అనవసరం! నా నిశ్చయాన్ని మార్చలేరు."

"—సుందరీ, నాన్నా, అమ్మా—ఎవ్వరూ నన్ను అర్థం చేసుకోరేం? ఒక అమాయక జీవిని బలి పెట్టటానికైనా ఇష్టపడతారు గానీ, మనకు మనం నిర్మించుకున్న ఈ అడ్డుగోడలను పడగొట్టటానికి ప్రయత్నించరేం?"

—మధురమూర్తి కండ్లలో గిర్రున నీళ్ళు తిరిగాయి. గోడమీద అమర్చిన గౌరీపతిగారి ఫొటో మీదికి అప్రయత్నంగా అతని దృష్టి మళ్ళింది.

—మళ్ళీ డైరీ లోని ఇంకో పేజీ తిప్పాడు.

"జీవితంలో ఎదురైన గడ్డు రోజు ఇది! నేను వెళ్ళిపోతున్నాను! .... చిన్నప్పటినుంచీ అల్లారు ముద్దుగా పెరిగిన నేను ఈ పరిసరాలను, ఇంటినీ అమ్మనూ, నాన్ననూ, చెల్లాయినీ.......అందర్నీ వదిలి వెళ్ళిపోతున్నాను......... నా కమలే నాకు సర్వస్వం! బావ—సమక్షంలో రిజిస్టర్—మేరేజీ చేసుకున్నాం. బావే అన్ని ఏర్పాట్లూ చేశాడు. ఎవరికీ తెలియకుండా!........స్టేషనులో మా ఇద్దరికీ వీడ్కోలు ఇచ్చిన బావ మొఖాన్ని మరువ లేకుండా ఉన్నాను. ... బంధాలను తెంచుకుందామనుకున్నా, ఈ అనుబంధం మిగుల్తుందేం?"

డైరీని మూసివేశాడు. అతని కంటిముందు 'నాన్న' మెదిలాడు. కనురెప్పలను మూసుకుంటూ అస్పష్టంగా తన హృదయ—ఫలకంమీద ఏర్పడిన నాన్న—రూపానికి మెరుగులు దిద్దటానికి ప్రయత్నించాడు గానీ, అది చెదిరిపోయింది లిప్తకాలంలో.... "అమృత హృదయుడు" అని గొణుక్కుంటూ డైరీని బల్లమీద పెట్టి ఏదో ఆలోచిస్తూ కండ్లను మూసుకున్నాడు.

—ఇంతలో బయట నవ్వడి వినిపించింది! టకటక చెప్పులను శబ్దం చేసుకుంటూ, మంజుల గదిలోకి వచ్చింది.

కను రెప్పలను మూసుకొని పరాగ్గా ఏదో ఆలోచిస్తున్న మూర్తి ఉలిక్కిపడి లేచాడు. ఆమె కనీసం అతడు అక్కడ ఉన్నాడన్న సంగతి గూడా గమనించనట్లుగా 'జానకమ్మా! అన్నం పెట్టూ!' అంటూ లోనికి వెళ్ళిపోయింది.

సరదాగా మంజులతో మాటలను కలుపుదామనుకున్న మూర్తికి ఆశాభంగమయింది. అతను మంజులతో ఎన్నో విషయాలు చెబుదామనుకున్నాడు! మామయ్య విషయంలో తల్లి సానుభూతి లేకుండా ప్రవర్తించినందుకు క్షమార్పణ చెప్పుకుందామనుకున్నాడు!—మామయ్యను గురించి తనకున్న అభిప్రాయాలూ, ఆయన్ను చూడకముందు తను వివిధంగా హృదయంలో రూప—కల్పన చేసుకున్నదీ........ఇంకా ఎన్నో?

—జానకమ్మ వచ్చి భోజనానికి పిల్చింది. అతను లేచి డైనింగ్ హాల్లోకి నడిచాడు. అక్కడ ఎవరూ లేరు! టేబుల్‌మీద తనొక్కడికే ఏర్పాట్లు చేసి ఉన్నాయి.

'మంజుల తినదా?' కూర్చుంటూ అడిగాడు.

'తరువాత తింటుందట' — వంట—మనిషి జవాబిచ్చింది.

'ఇలా రమ్మను' విషయ మేమిటో అర్థంగాక ఆమెను పిల్చి కనుక్కుందామనుకున్నాడు.

—మంజుల విసురుగా లోపలినుండి వచ్చింది.

“మంజులా! భోజనం చేయవా?” అడిగాడు అతను.

'చేస్తాను' ఆమె రూక్షంగా జవాబిచ్చింది.

“ఇంకేం— ఇద్దరికీ వడ్డించండి” అని వంట మనిషికి పురమాయించాడు.

'ఇప్పుడు నేను తినను! మీరు తిన్న తరువాత తింటాను'—ఆమె కరుకుగా అన్న మాటలకు అతను నివ్వెరపోయాడు.

—సంబాళించుకొని తేలిగ్గా నవ్వటానికి ప్రయత్నం చేస్తూ, 'ఫర్వాలేదు! నా కా పట్టింపులు ఏమీ లేవు! నీవు కల్సి భోజనం చేయవచ్చు' అన్నాడు.

“మీ కా పట్టింపులు లేకపోయినా, మాకున్నాయి! చూస్తూ చూస్తూ మిమ్మల్ని చెడగొట్టలేం” విసురుగా అనేసింది ఆమె మాటలను!

మూర్తి—హృదయం బరువైంది! అతి కష్టం మీద నిభాయించుకొని, “మంచిది” అని, భోజనం చేయటానికి ఉపక్రమించాడు.

ఆరోజు మూర్తి—మనసు మనసులోలేదు మంజుల ప్రవర్తన అతనికి అర్థం గాలేదు. భోజనం దగ్గర జరిగిన సంఘటన అతని హృదయాన్ని బాగా గాయపర్చింది—తనను బుద్ధిపూర్వకంగానే నొప్పించటానికి ఆవిధంగా చేసిందని అతను గ్రహించాడు. క్రితం రోజు గౌరీపతిగారి ప్రక్కనే కూర్చుని అతను భోజనం చేశాడు. మంజుల వడ్డించింది. అటువంటిది ఇవ్వాళ ఎవరిమీద ఆ కోపం? రక రకాలుగా ఆలోచించుకుంటూ, సరిపెట్టుకోటానికి ప్రయత్నించాడు అతను.

ఆ సాయంత్రం గౌరీపతిగారు వచ్చిన తరువాత అందరూ టీ తీసుకుంటున్నప్పుడు కల్సుకున్నాడు.

'మూర్తీ! నేను ఇల్లు వదిలి వచ్చే సమయానికి ఇంకా నీవు పుట్టలేదు. ఎంత కోరుకునేవాణ్ణి....... బుల్లి అల్లుణ్ణి ఎత్తుకోవాలని అప్పట్లో”—ఏదో ప్రస్తావన వచ్చి, ఆయన కండ్లు మూసుకొని, టీ త్రాగుతూ అన్నారు.

మూర్తి వినటం మొదలెట్టాడు. మంజుల ముఖం ప్రక్కకు తిప్పుకుంది!

“మీ అత్తయ్య చనిపోయినప్పుడు అమ్మకు కబురు—చేశాను వచ్చి చూసి—పొమ్మని! అప్పట్లో బరంపురంలో ఉంటుండేవాణ్ణి. అంత దూరం ప్రయాణం చేయలేక రానట్లుంది.”

మూర్తి మాట్లాడలేదు.

'ఇష్టంలేక రాలేదు' పెళుసుగా అనేసింది మంజుల!

—మూర్తి ఉలిక్కిపడి, మంజుల వైపు చూశాడు. ఆమె అతనినుంచి చూపులను మరల్చుకుంది.

'తప్పు!' అన్నట్లుగా సైగ చేశారు గౌరీపతి గారు.

బాధగా తలవంచుకున్నాడు మూర్తి.

'బావ ఉంటే, వచ్చేవాడు! తప్పకుండా వచ్చేవాడు!' గొణుక్కున్నట్లుగా గౌరీపతిగారు మాట్లాడారు.

టీ త్రాగుతూ, రెండు నిముషాలు ఎవరూ మాట్లాడలేదు. కొంచెం సేపయిన తరువాత గౌరీ

ప్రియుడు: మనం సరదాగా సాత్‌నూరు వెడదామా?

ప్రేయసి: నో నో డార్లింగ్! అవన్నీ సినిమా ప్రేమికులు కే కాని, మనలాంటి వాళ్ళకి కాదు!!

కె. రంగారావు (కాకరపర్రు)

పతిగారే అన్నారు—'అన్నట్లు—మూర్తీ! నీవు హైదరాబాద్‌లోని విశేషాలు చూడలేదు అనుకుంటాను! సాయంత్రం మంజులను తీసుకెళ్ళి అన్నీ చూసి రా!'

మూర్తి మంజులవైపు ఆశగా చూశాడు

“లేదు నాన్నా! ఇవ్వాళ స్నేహితులమంతా కల్సి సినిమా ప్రోగ్రాం వేసుకున్నాం!” అన్నది ఆమె ససేమిరా వీలులేదన్నట్లు!

—గౌరీపతిగారు కొంచెం బలవంతం చేయబోయారు. మూర్తి వారించి—'ఫర్వాలేదు! నన్ను మరీ అమ్మాయిక్రింద జమకట్టకు మామయ్యా! తోడు లేకుండా వెళ్ళగలను' అన్నాడు.

* * *

మూర్తికి ఆర్డర్సు వచ్చాయి! సోఫాలో కూర్చుని ఏదో చదువుకుంటున్న గౌరీపతిగారికి సంతోషంగా ఈ వార్తను చెప్పాడు. మామయ్య చేసిన సహాయానికి కృతజ్ఞతలు గూడా తెల్పుకున్నాడు!

ఉద్యోగం దొరుకుతుందన్న విషయం ఇంతకు మునుపే ధృవపడినప్పటికిని ఆర్డర్సు చూడగానే పట్టలేనంత సంతోషం కల్గింది మూర్తికి. మంజుల తోటలో సాయంత్రం—పూట చల్లగాలికి తిరుగుతుంటే, హుషారుగా మూర్తి అక్కడకు చేరుకున్నాడు.

అతన్ని చూసి మంజుల త్వరగా ఇంటిలోపలికి వెళ్ళటానికి ఉద్యుక్తురాలయింది.

'మంజులా!' అని పిల్చాడు.

ఆమె అప్రయత్నంగా ఆగిపోయింది.

'నాకు ఉద్యోగం దొరికింది' మూర్తి ఉత్సాహంగా చెప్పాడు.

'సంతోషం!' నిర్వికారంగా ఆమె అన్నది.

అతని ఉత్సాహం చప్పగా చల్లారిపోయింది. ఎలా మాట్లాడాలో తెలీక, సిమెంటు బెంచీమీద కూలబడ్డాడు.

రెండు నిముషాలు నిశ్శబ్దంగా గడిచిన తరువాత అన్నాడు 'నాతో మాట్లాడటం ఇష్టం లేనట్లుంది'

'అదేంలేదు.'

'నామీద నీకు అంత కోపం ఎందుకు వచ్చిందో అర్థం గావటంలేదు'

“.........”

అతను అమాయకంగా నవ్వి, 'నీతో చాలా విషయాలు మాట్లాడాలి' అన్నాడు.

విసుగ్గా ఆమె అతన్ని చూసింది.

మూర్తి బెదిరాడు. కొంచెంసేపు ఎవరూ మాట్లాడలేదు.

అతనికి ఈ స్తబ్దత ఎబ్బెట్టుగా అన్పించి, 'మీరు ఏదో పని—తొందరలో ఉన్నట్లుంది! వెళ్ళండి' అన్నాడు.

అకస్మాత్తుగా ఏకవచన ప్రయోగం బహువచనం క్రింద మారినందుకు ఆమెకు కొంచెం ఆశ్చర్యం కల్గింది. అయినప్పటికిని దాన్ని కప్పి పుచ్చుకొని, 'మీరెందుకు పిలిచినట్లు?' అన్నది.

'మామయ్య—విషయం అమ్మ సహృదయంతో ఆలోచించలేదు. పొరపాటు జరిగింది'

'అయితే?'

“అయితే........” మధురమూర్తి ఇరకాటంలో పడి, చెప్పదల్చుకున్న మాటలను బయటకు చెప్పలేక కంగారుపడ్డాడు.

'మీకు కోపం వచ్చినట్లుంది!' ధైర్యంచేసి అన్నాడు.

'ఎందుకు?'

'మన కుటుంబ వ్యవహారాలను గురించి' సాఫీగా మాట్లాడుదామనే ప్రయత్నంలో అన్నాడు.

ఆమె బాధగా నిట్టూర్చి, “ఉఁ! మన కుటుంబం చాలు!........నాన్నను ఇంటి బయటకు నిర్దయగా పంపించేటట్లు చేసినప్పుడు ఉమ్మడి వ్యవహారాలను గురించి ఎవరూ ఆలోచించటానికి సాహసించలేదనుకుంటాను! మమ్మల్ని వెలివేసినట్లు చూస్తున్నప్పుడు వాటి ప్రసక్తి లేదేం?” అన్నది.

“—పొరపాటయింది! దానికి బాధ్యులయిన వారు చాలా అన్యాయంగా ప్రవర్తించారు.”

అతి నెమ్మదిగా చెప్పాడు.

ఆమె 'మన బంధుత్వ బంధాలు ఎప్పుడో తెగిపోయాయి! వాటిని మీ . ....లాభంకోసం ముడి వేయటానికి ప్రయత్నించడం అనవసరపు శ్రమ” అంది. మూర్తి నివ్వెరపోయాడు. సంబాళించుకుని, 'క్షమించండి చనువు ఎక్కువగా తీసుకొని మాట్లాడినందుకు!' అని మాత్రం అనగల్గాడు.

“ఇప్పుడు మీ అందరికీ దూరంగా వచ్చేశాం! మాకు ఎవరితోటీ సంబంధంలేదు. మా మట్టుకు మేము స్వతంత్రులం! మాకు బంధువులు లేరు; ప్రాణంపెట్టే మిత్రులు తప్ప! ... నాన్న కొంచెం పలుకుబడి సంపాదించాడని స్వార్థంతో ఉపయోగించుకోవాలనుకోవటం కేవలం.......”

"మంజులగారూ!" మూర్తి అరిచాడు.

"సన్నంత తేలిగ్గా జమ—కట్టకండి' చరచరా తోట బయటకు వెళ్ళిపోయాడు.

*   *   *

'ఏమయినా సరే నాన్నా! అతను మనమీదున్న అభిమానంతోటి ఏమీ రాలేదు అత్తయ్య-ఉత్తరం చూస్తేనే తెలుస్తున్నది. నిన్ను అంత తేలిగ్గా జమ కట్టడం ఏమీ బాగాలేదు ఆమేమీ పోషించటంలేదుగదా మనను!"

"నీ వింత తొందరపడటం మంచిదిగాదు! మధుర మూర్తి అంత స్వార్థపరుడు అనుకోను నేను! ఒక వేళ అతను మనం చేసే సహాయానికి కృతఘ్నుడుగా ప్రవర్తించేటట్లయితే—అలాగే కానివ్వు! ఉపకారం చేసినవాడు ఎన్నటికీ చెడిపోడు."

సినిమానుంచి తిరిగి—వచ్చి, అప్రయత్నంగా తండ్రీ కూతుళ్ల సంభాషణను విన్న మూర్తి హృదయంలో అగ్నిపర్వతాలు బ్రద్దలయాయి! మంజుల తనను ఆవిధంగా అపార్థం చేసుకున్నందుకు గుండెల్లో నిప్పులు చెరిగినట్లయింది. మెదలకుండా గదిలోకి వెళ్ళి చీకట్లో పరుపుమీద వాలాడు బరువెక్కిన హృదయంతో!

మర్నాడు మధురమూర్తి ప్రయాణమయ్యాడు.

గౌరీపతిగారు, 'ఎందుకింత తొందర' అని అడిగాడు.

—'వెళ్ళాలి! వచ్చి మళ్ళీ డ్యూటీలో జాయిను అవ్వాలి' మూర్తి జవాబిచ్చాడు.

'అమ్మను తీసుకొనిరా! ఎన్ని రోజు లయిందో దాన్ని చూసి' గౌరీపతిగారి మాటలు విన్న మూర్తి నవ్వి, 'అలాగే' అన్నాడు.

తెలియని విలువలు

—వెళ్ళబోయేముందు మంజులతో 'వెళ్తున్నా' అన్నాడు మూర్తి.

'మంచిది!' అన్నది ముక్తసరిగా.

అతను వెళ్ళిపోయాడు! కంటికి కనబడేంత సేపు అతన్ని చూసి గౌరీపతిగారు లోపలికి నడిచారు.

అతను ఖాళీ చేసిన గదిని యథాప్రకారం సర్దుదామని మంజుల ఆ గదిలోకి వెళ్ళింది. కిటికీ లోంచి విపరీతంగా వీచే పెద్దగాలికి ఏవో కాగితాలు రెపరెపమని ఆమె దృష్టిని ఆకర్షించాయి.

అక్కడొక పెద్ద ఉత్తరం పెట్టి వుంది. అప్రయత్నంగా విప్పింది.

"మంజులగార్కి!

ఈ ఉత్తరాన్ని మీకు వ్రాయటానికి పూనుకోవటం సాహసమే! తప్పకుండా మీ దృష్టిలో ఇది పడుతుందనే గట్టి నమ్మకంతోనే వ్రాస్తున్నాను. ఒకవేళ వీరు చూడకపోతే......పోనీండి!

మామయ్యను చూడకముందే నేను చాలా గొప్ప వ్యక్తిగా రూప కల్పన చేసుకున్నాను. ఆదర్శప్రాయుడుగా అభిప్రాయముంచుకున్నాను! — ఆయన్ను చూసిన తరువాత గూడా ఆ అభిప్రాయాలు చెరిగిపోలేదు. ఆయనమీద గౌరవభావం రెండింతలు పెరిగింది నా దృష్టిలో మామయ్య స్వతంత్రుడు—సాహసి!...... పరిపూర్ణమైన మానవుడు! నేను గర్వపడుతున్నాను, అటువంటి వ్యక్తిని మామయ్యగా నాకు భగవంతుడు ప్రసాదించినందుకు.

మొదటినుంచి మీరు నన్ను పూర్తిగా అపార్థం చేసుకున్నారు. కేవలం మామయ్య ప్రాపకంతో ఉద్యోగం సంపాదించుకోటానికి వచ్చిన స్వార్థపరుడిగా, కృతఘ్నుడిగా ఊహించుకున్నారు. మీరు పొరపాటు—పడ్డారు! ఆయన ఆదరాభిమానాలే నాకు చాలు! ఆయన మీదున్న గౌరవం తరగకుండా ఉండటమే నాకు కావల్సింది!

పోతే అమ్మ విషయం—మామయ్య ఎంత అధునాతనుడో, అంత సనాతనురాలు!— వారి మనస్త్వాలు సమాంతర రేఖలు! వాటిని కలపబూనటం సాహసమే అవుతుంది నా దృష్టిలో.

మనుష్యులను సున్నితంగా నొప్పించే విద్య మీకు భలేగా పట్టుబడింది! పరిస్థితులను అర్థం చేసుకుని దూరం ఆలోచించే మనసత్వం మీది కానందులకు నాకు బాధగా వుంది......అమ్మకూ, మీకూ చాలా దగ్గర పోలికలున్నాయి!

మామయ్య మీదున్న గౌరవాన్ని నిరూపించుకోటానికి ఉద్యోగాన్ని వదులుకోవటం సాహసమే అవుతుంది! అమ్మ అకలితో అలమటించి పోతున్నప్పటికిని, చేజిక్కిన పండును అనుభవానికి రానీయకుండా, చేతులారా చేసుకుంటున్న దురదృష్టవంతుణ్ణి. మామయ్య గొప్పతనాన్ని కేవలం ఉద్యోగం ఇప్పించే వ్యక్తిగా విలువకట్టి ఆయన్ను తేలిక చేసుకోను!

—అమ్మను తీసుకొచ్చి చూపిస్తానని దేవుడులాటి మామయ్యకు అబద్ధం చెప్పాను! క్షమార్పణలు మీ ద్వారా ఆయనకు చెప్పుకుంటున్నాను!

సాధ్యమైనంతవరకూ ఇక హైద్రాబాదు రావటానికి ప్రయత్నించను"

మధురమూర్తి. ★